పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

● ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జనవరి 26 : విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన పెన్షనర్ల పితామహుడు స్వర్గీయ డీఎస్ నకార విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల కోరిక మేరకు స్థానికులు సంకినేని కృష్ణారావు, వెంకటేశ్వర్‌రావు, రవీందర్ రావు సమిష్టి సహకారంతో రూ.25 లక్షలు వెచ్చించి నూతన భవనం అందుబాటులోకి తేవడం అందరి అదృష్టమన్నారు. రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పెన్షనర్ల మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ సంకినేని స్వరూపారవీందర్‌రావు, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, పుల్లయ్య, యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆకారపు రాములు, తాటి విజయమ్మ పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలి

● రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జున్‌రెడ్డి

కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, జనవరి 26 : దేశంలో కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జున్‌రెడ్డి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, ఇఫ్ట్యూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. మూడు వ్యవసాయ చట్టాల ఉప సంహరణ సందర్భంగా ఎస్‌కేఎంకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రధాని మోదీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగామ బైపాస్ రోడ్ నుంచి ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాల మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ట్రాక్టర్, వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్‌రెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కంబాల శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శంకర్, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ తగిన బుద్ధి చెప్పాలి

కోదాడ టౌన్ : కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. పట్టణంలో కేంద్రానికి వ్యతిరేకంగా నిర్వహించిన ట్రాక్టర్స్, ఆటో, మోటార్ సైకిల్‌ల ర్యాలీలో ఆయన మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచి పేదలకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, సీఐటీయూ జిల్లా నాయకుడు మిట్టగణుపుల ముత్యాలు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : కోదాడ పట్టణంలో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక విభాగం అధ్వర్యంలో ట్రాక్టర్స్, మోటారు సైకిల్, ఆటో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మిట్టగనుపుల ముత్యాలు, సైదులు, శ్రీరాములు, వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

● మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడటౌన్, జనవరి 26 : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కలపంగు కల్యాణ్, జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన ననబాల రమేశ్, మల్లాపురం గ్రామానికి చెందిన పల్లా రవి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. వారందరూ బీఆర్ఎస్ సభ్యత్వాలు కలిగి ఉండడంతో పార్టీ బీమా కింద బాధిత కుంటుబ సభ్యులకు మంజూరైన రూ.2 లక్షల చొప్పున చెక్కులను శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

మునగాల : బీఆర్ఎస్ నాయకుడు, మండల కేంద్రానికి చెందిన బంగారపు సత్యం తండ్రి, విశాంత్ర విద్యుత్ శాఖ అధికారి వీరబ్రహ్మచారి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువజన నాయకుడు నవీన్‌రెడ్డిని పరామర్శించారు. సహకార సంఘం చైర్మన్ సత్యనారాయణ, మండలాధ్యక్షుడు రమేశ్, ఉపేందర్, కృష్ణ, లాక్యానాయక్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు : మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

కోదాడటౌన్, జనవరి 26 : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కటకొమ్ముగూడెం రోడ్డు బైపాస్ పక్కన మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడా నిర్వాహకులు కత్రం చారిత్రబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఎన్ఆర్ఐ కత్రం శ్రీకాంత్‌రెడ్డిని అభినందించారు. మొదటి బహుమతి బైపాస్ లెవెన్ లాజర్ టీమ్, ద్వితీయ మదర్ బాయ్స్ సాలార్జంగ్‌పేట, తృతీయ బబ్లు జట్టు గెలుపొందాయి. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ ఉమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్‌జానీ, యేర్నేని బాబు, ముత్తవరపు పాండురంగారావు, వంగవీటి రామారావు, ఈదుల కృష్ణయ్య, బుర్రా పుల్లారెడ్డి, బుర్ర ప్రమోద్‌రెడ్డి, తీగల నరేశ్, మోహన్ రెడ్డి, మడియాల సత్యనారాయణ, కిరణ్ రెడ్డి, నరేశ్, పట్టాభిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

అర్వపల్లి, జనవరి 26 : బీఆర్ఎస్ కార్యకర్త, మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి శివ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శివ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గోసుల విజయ్‌కుమార్, కాటబత్తిని లక్ష్మీనర్సు, సైదులు ఉన్నారు.

యాదగిరిగుట్టలో నిత్యోత్సవాలు

● ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ

స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 26 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం నిర్వహించారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామివారికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాలను ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. అనంతరం స్వామివారికి హారతినిచ్చి భక్తుల గోత్రనామాలు పేరిట సంకల్పం చేశారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవ జరిపారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణ తంతును చేపట్టారు. ప్రధానాలయంలో సాయంత్రం వేళలో స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి వేళలో స్వామివారి తిరువారాధన చేపట్టి, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామివారికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాదనలు అత్యంత వైభవంగా సాగాయి. సాయంత్రం ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం అత్యంత వైభవంగా సాగింది. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని అద్దాల మంటపంలోని ఊయలతో శయనింపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ లాలిపాటలు కోలాహలంగా కొనసాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. గణతంత్ర దినోత్సవం సెలవు దినం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. సుమారు 26 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. స్వామివారి ఖజానాకు రూ.33,56,345 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ రామకృష్ణారావు తెలిపారు.

నేడు గుట్టలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాదగిరిగుట్ట, జనవరి 26 : యాదగిరిగుట్టలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సురేంద్రనాయడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

మోత్కూర్‌లో..

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న విద్యుత్ స్తంభాల తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నందున సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్ : ఎల్లమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్, జనవరి 26 : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సీస ఇస్తారి తల్లి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా.. శుక్రవారం దశదినకర్మలో ఆయన పాల్గొన్ని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశ్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనంతుం జంగారెడ్డి, నాయకులు బొలగాని మెహన్‌గౌడ్, మల్లేశ్‌మిత్ర, మహేశ్, నర్సింహ, ప్రశాంత్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రానికి చెందిన బొరెడ్డి సంతోశ్‌రెడ్డి తల్లి సరోజిని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల శ్రీనివాస్‌తో పాటు పలువురు నేతలు శుక్రవారం కుటుంబసభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, శంకర్‌నాయక్, మాజీ ఎంపీపీ బొరెడ్డి రాంరెడ్డి, పడాల చంద్రం, కల్లూరి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కొరటికల్‌లో మాజీ సర్పంచ్ పురుషోత్తాన్ని పరామర్శిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మృతుల కుటుంబాలకు మాజీ ప్రభుత్వ విప్ సునీత పరామర్శ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్‌కు చెందిన మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం తల్లి చంద్రకళ, సిద్ధాపురం గ్రామానికి చెందిన ఏనుగు కరుణాకర్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి ఇటీవల మృతి చెందగా.. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు భిక్షపతి, సర్పంచ్ సత్తయ్యగౌడ్, రాంరెడ్డి, మహేశ్ ఉన్నారు.

ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న ఆలయ పర్యవేక్షకుడు రాజన్‌బాబు

ఆలయ పర్యవేక్షకుడు రాజన్‌బాబు సేవకు గుర్తింపు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో విధులు నిర్వర్తించే అధికారికి ఉత్తమ సేవ పురస్కారం దక్కింది. గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఆలయంలో పర్యవేక్షకుడిగా పనిచేసే రాజన్‌బాబు ప్రతిభను గుర్తిస్తూ ప్రశంసా పత్రం వరించగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంత్ కే జండగే చేతుల మీదుగా అందుకున్నారు. రాజన్ బాబు ప్రశంసా పత్రం అందుకోవడం ఇది రెండోసారి.

సమాజ సేవ దేశ సేవతో సమానం

● రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ

మాట్లాడుతున్న రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ

వలిగొండ, జనవరి 26 : సమాజ సేవ చేయడం దేశ సేవ చేయడంతో సమానమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. శుక్రవారం మండలంలోని పులిగిల్ల జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన గణతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గట్టు శంకర్ ఆధ్వర్యంలో సేవా భారత్ స్వచ్ఛంద సంస్థ చేపట్టిని బాదంపాల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. గట్టు శంకర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంవత్సరం పాటు బాదంపాలు పంపిణీ చేస్తామనడం అభినందనీయన్నారు. అమ్మా నాన్న అనాథ ఆశ్రమం ద్వారా వందలాది మంది అనాథలను చేరదీసి ఆలన పాలన చూసుకుంటుండడం దేశ సేవతో సమానమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మిర్యాల శ్రవణ్‌కమార్, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, పైళ్ల రవీందర్ రెడ్డి, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి, గట్టు శ్రావణిశంకర్, సింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న సర్పంచ్ నగేశ్

ఆత్మకూరు(ఎం), జనవరి 26 : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ జన్నాయికొడె నగేశ్ శుక్రవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, ప్రధానోపాధ్యాయుడు అరవిందరాయుడు, ఉప సర్పంచ్ నవ్య, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బీరప్ప పాల్గొన్నారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

కస్తూర్బా పాఠశాలను ఎమ్మెల్యే కుంభం ఆకస్మిక తనిఖీ

భువనగిరి అర్బన్, జనవరి 26 : భువనగిరి పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గదులను పరిశీలించి సౌకర్యాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం మెను ప్రకారం అందుతుందా లేద అని ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



మోత్కూరు మండల సర్పంచులకు సన్మానం చేసిన ఎంపీపీ కల్పనాలక్ష్మీనర్సింహారెడ్డి

సర్పంచులకు సన్మానం

మోత్కూరు, జనవరి 26 : మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులకు ఎంపీపీ రచ్చ కల్పనాలక్ష్మీనర్సింహారెడ్డి శుక్రవారం సన్మానం చేశారు. ఈ నెలాఖరుతో సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఆయా గ్రామాల సర్పంచులకు శాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచుల ఫోరం కన్వీనర్ రాంపాక నాగయ్య, సర్పంచులు ఎలుగు శోభాసోమయ్య, అండెం రజితారాజిరెడ్డి, ఉప్పల లక్ష్మి, పేలపుడి మధు, బత్తిని తిరుమలేశ్, పైళ్ల విజయ, డి.మల్లేశ్, కవితాశ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న ప్రవీణ్

చౌటుప్పల్, జనవరి 26 : పట్టణ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన తోట కూర ప్రవీణ్‌కు వీలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2024 లభించింది. శుక్రవారం గణతంత్ర దినోత్స వేడుకల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అవార్డు అందజేశారు. రైతులకు ఉపయోగపడే పరికరాలు తక్కువ ఖర్చుతో తయారు చేసినందుకు అవార్డుకు ఎంపిక చేశారు.

మాసాయిపేటలో నేటి నుంచి ఉర్సు

యాదగిరిగుట్ట, జనవరి 26 : మండలంలోని మాసాయిపేటలో గల హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి దర్గాలో శనివారం, ఆదివారం ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎండీ యాకుబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం గంధం, ఆదివారం దీపారాధన ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం చేపట్టే ఖావలీ పూజలతో ఉర్సు ముగుస్తుందని వెల్లడించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మోత్కూరు, జనవరి 26 : మండలంలోని పొడిచేడు మూసీ నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. స్థానికుల సమాచారంతో అనాజిపురం వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సిబ్బంది గుర్తించారు. పోలీసులను చూసిన ట్రాక్టర్ డ్రైవర్ నర్రె మహేశ్ కారులో పారిపోయేందుకు ప్రయత్నించాడు. దాంతో కారును నడిపిన బండ నవీన్, ఇసుకను తరలించిన మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫిబ్రవరి 1 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

ఆత్మకూరు(ఎం), జనవరి 26 : మండల కేంద్రంలో నేతాజీ యువజనమండలి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుంచి నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ పోటీల కరపత్రాలను శుక్రవారం ప్రజాప్రతినిధులు, యువజన సంఘం సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జెన్నాయికోడె నగేశ్, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య, శంతన్‌రాజు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), జనవరి 26 : మండలంలోని కూరెళ్లలో నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చిరాములు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా.. సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎరుకల స్వామిగౌడ్, గడ్డం అశోక్, నందారెడ్డి, మల్లేశ్, పాపయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

పలువురు జిల్లా పోలీసులకు సేవా పథకాలు

సూర్యాపేట సిటీ, జనవరి 26 : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీసులు పలువురికి ఉత్తమ సేవా పథకాలు లభించాయి. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ముగ్గురు, ఉత్కృష్ట సేవా పతకానికి ముగ్గురు, సేవా పతకానికి 16 మంది ఎంపిక కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో సదరు సిబ్బందిని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే అవార్డులు అందించి అభినందించారు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎల్.గోపి నాయక్ (హెచ్‌సీ, తుంగతుర్తి), కె.నగేశ్‌వర్మ (హెచ్‌సీ మోతె), పి.సాగర్‌రావు (హెచ్‌సీ కోదాడ), ఉత్కృష్ట సేవా పథకానికి జి.రాములు (హెచ్‌సీ హుజూర్‌నగర్), బాబర్ అలీ (పీసీ తుంగతుర్తి), శ్రీనివాసులు (పీసీ మద్దిరాల), 2023 తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలకు ఆర్.కనకరత్నం (ఏఎస్ఐ చివ్వెంల), ఎం.వెంకయ్య (ఏఎస్ఐ డీసీఆర్‌బీ), బి.హనుమాన్ (ఏఎస్ఐ ఎస్‌బీ), కె.పోతులురాచారి (ఏఎస్ఐ కోదాడ టౌన్), బి.ఆనంద్‌నాయక్ (ఏఎస్ఐ మేళ్లచెర్వు), బి.లింగారెడ్డి (ఏఆర్ ఎస్ఐ ఆర్మూర్ రిజర్వ్), ఎస్.గోవర్ధన్ (హెచ్‌సీ చివ్వెంల), ఎం.హుస్సేన్ (హెచ్‌సీ కోదాడ), పోలీస్ సేవా పతకాలు 2023కు ఎండీ.జహంగీర్ (ఎస్ఐ సీసీఎస్ సూర్యాపేట), ఎం.సైదులు (ఏఎస్ఐ నేరేడుచర్ల), జి.వెంకన్న (ఏఎస్ఐ చివ్వెంల), వి.వెంకన్న (ఏఎస్ఐ సూర్యాపేట రూరల్), ఎ.శ్రీనయ్య (ఏఆర్ ఎస్ఐ అర్మూడ్ రిజర్వ్), డి.భగవాన్ (హెచ్‌సీ మోతె), వి.రవీందర్‌రెడ్డి (హెచ్‌సీ సూర్యాపేట రూరల్), ఎం.డి.అజ్గర్ అలీ (అర్వపల్లి) ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

తిరుమలగిరి, జనవరి 26 : తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన కందుకూరి చంద్రమ్మ, నర్సయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష్మయ్య మండల పరిధిలోని తొండ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 100 మందికి శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మందడి పద్మారెడ్డి, గాదరబోయిన సురేశ్, రామచంద్రన్‌గౌడ్, సోమేశ్, పోతరాజు ముత్తయ్య, హెచ్ఎం అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్స్ 43వ వార్షికోత్సవం